క్లుప్తంగా

నేడు ఈద్ మిలాప్

స్టేషన్ మహబూబ్‌నగర్: జమాతే ఇస్లామి హింద్ మహబూబ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని అలీస్ కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 7గంటలకు ఈద్‌మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖలీల్ రషీద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య వక్తలుగా డాక్టర్ ఇస్లాముద్దీన్ ముజాహెద్, మహ్మద్ అజీజుర్ రెహమాన్, జేఐహెచ్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖాజాపాష, అతిథులుగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్, పట్టణ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ పరంజ్యోతి హాజరవుతారని పేర్కొన్నారు. ఈద్‌మిలాప్ కార్యక్రమంలో కులమతాలకతీతంగా ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

సమ్మె నోటీసు అందజేత

నవాబుపేట: మే 5వ తేదీ నుంచి తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నట్లు పంచాయతీ కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పంచాయతీల కారోబార్లు, ఇతర సిబ్బంది మండల కేంద్రంలో ఎంపీడీఓ శ్రీలతకు సమ్మె నోటీసు అందించారు.

మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కోయిల్‌కొండ: భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అభంగపట్నంలో మేడే వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ 1886లో కార్మికవర్గం 18గంటల వరకు శ్రమ చేస్తూ శ్రమకు తగిన వేతనాలు ఇవ్వకుండా బానిసలుగా బతికారని తెలిపారు. ఈ క్రమంలో 8గంటలు పనివిధానం కోసం పోరాటాలు చేయగా, అక్రమ కేసులు పెట్టి ఉరికంబాలు ఎక్కించారని తెలిపారు. వాళ్ల ఆశయాల భాగంగానే మేడేను నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. మే 1న అభంగపట్నంలో జెండావిష్కరణ సభ ఉంటుందని, కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సత్య, కేశవులు, కొండయ్య, కథలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో మేడే స్ఫూర్తితో ఇఫ్టూ ఆధ్వర్యంలో గురువారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు పుట్టరాజు, రంగయ్య, శ్రీను, కురుమూర్తి, రవి, భీమ్‌సింగ్, రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని బాయ్స్ హాస్టల్‌లో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ ఇస్తున్నట్లు గోరక్ శిక్వాడీ, గోరక్ సేన బృందం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 40 రోజుల్లో ఇంగ్లిష్‌లో చదవటం, రాయడం, మాట్లాడాన్ని నేర్పిస్తున్నట్లు గోరక్ శిక్వాడీ, గోరక్ సేన కె.లక్ష్మణ్ నాయక్ వివరించారు. ఈనెల 30 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఉదయం 7నుంచి 9గంటల వరకు నిర్వహించే శిక్షణా తరగతులకు 6నుంచి ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. వివరాలకు 8490911336, 9959903537 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

గ్రాడ్యుయేషన్ డే

మహబూబ్‌నగర్ రూరల్: పట్టణంలోని రామయ్యబౌలి సెక్టార్ పరిధిలో గల గచ్చిబౌలి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా 1, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసీమ్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు బదరునిస్సా, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

అధిక చార్జీలు వసూలు చేయొద్దు

మహబూబ్‌నగర్ క్రైం: ఈనెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించే కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి ఆటో డ్రైవర్లు ఆయా సెంటర్స్ డ్రాప్ చేసే క్రమంలో ఎక్కువ చార్జీలు వసూలు చేయరాదని ట్రాఫిక్ సీఐ అశోక్, టూటౌన్ సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలో ఉన్న పలువురు ఆటో డ్రైవర్లకు గురువారం సాయంత్రం బస్టాండ్ సమీపంలో అవగాహన కల్పించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు వస్తుంటారని, వీరిలో చాలా మంది అభ్యర్థులకు సెంటర్ అడ్రస్ తెలియక ఇబ్బందులు పడుతుంటారన్నారు. అలాంటి వారిని సరైన సెంటర్ వద్ద డ్రాప్ చేయాలన్నారు. నిర్ణీత సమయంలో అభ్యర్థులను ఆయా పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ పాల్గొన్నారు.

30న స్వరాజ్య పాదయాత్ర బహిరంగ సభ

మహబూబ్‌నగర్ రూరల్: దళితశక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహరాజు చేపట్టిన స్వరాజ్య పాదయాత్ర ముగింపు బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ క్రీడా మైదానంలో ఈనెల 30న జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.



పట్టువదలని విక్రమార్కుడు భగీరథుడు


భగీరథుడికి నివాళులర్పిస్తున్న అధికారులు, సగర సంఘం నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తన కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా అన్నారు. వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగీరథుడు పట్టువదలని విక్రమార్కుడిలా తన కఠోర దీక్షతో భూమికి గంగను తీసుకువచ్చాడని, ఇందుకు మారుపేరుగా భగీరథ వంశీయులైన సగర వంశీయులు నిలిచారని అన్నారు. అనంతరం జిల్లా సగర సంగం అధ్యక్షుడు ప్రణీల్‌చందర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం బీసీల్లో ఉన్న అన్ని కులాలకు అందించినట్లుగానే సగరులకు సైతం సంక్షేమ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కులానికి ఒక వృత్తి ఉందని, అయితే సగరుల ప్రధాన ఉత్తి అయిన నిర్మాణ రంగంలో అన్ని కులాల వారు చేరటం వల్ల నిర్మాణరంగంలో సగరులు రాణించలేకపోతున్నారని, దీన్ని దష్టిలో ఉంచుకొని సగరులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇదివరకే సగరుల కోసం ఏర్పాటు చేసిన సగర ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలని, 59వ జీఓను పునఃపరిశీలించాలని కోరారు. ఎలాంటి ఈఎంఐ, టెండర్లు లేకుండానే సగరులకు రూ.50లక్షల వరకు కాంట్రాక్టు పనులు చేసుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ట్యాంక్‌బండ్‌పై భగీరథ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సగరులకు రాజకీయాలలో ప్రాతినిధ్యంతో పాటు, జిల్లా కేంద్రంలో సగర విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గహాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్, సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ సాగర్, మహిళా అధ్యక్షురాలు పద్మావతి, సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రవి, సత్యనారాయణ సంఘం గౌరవ అధ్యక్షుడు సి.జి గోవర్ధన్, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో గురువారం భగీరథ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బుచ్చన్నసాగర్, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, జగదీష్‌సాగర్, బాబు, చెన్నసాగర్, రవిసాగర్, జగన్‌సాగర్, చెన్నప్ప, నారా యణ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

మురుగు పరిశీలన


శాంతినగర్‌లోని మురుగు గుంటను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని శాంతినగర్, విశ్వేశ్వరకాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. పది ఫీట్ల మట్టి రోడ్లు.. ఆపై గలీల్లో డ్రెయినేజీలు లేవు. మరోవైపు ఈ ప్రాంతంలో కొత్త ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. దీంతో ఎక్కడికక్కడ మురుగు పక్కనున్న ఓపెన్ ప్లాట్లలో నిలిచిపోతోంది. ఇదే విషయమై గత నెల 20వ తేదీన 'సాక్షి'లో 'డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు ఆయా ప్రాంతాలను గురువారం పరిశీలించారు. డ్రెయినేజీల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. శాంతినగర్‌లోని మూడో వీధి చివరలో ఇళ్ల నుంచి వచ్చే మురుగు సమీపంలోని ఓపెన్ ప్లాట్లలో చేరి పెద్ద కుంటగా తయారైంది. ముందుకు వెళ్లే మార్గం లేక అక్కడే నిలిచిపోతోంది. ఈ వారం రోజుల్లోనే రెండుసార్లు అకాల వర్షంతో అందులో వర్షపు నీరు సైతం చేరింది. దీంతో చుట్టుపక్కల వారు ఆందోళన చెందుతున్నారు. తాజాగా ఇది గమనించిన చైర్మన్ త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరంలో వార్డులో కంటి సమస్యలు ఉన్న వారందరికీ పరీక్షలు నిర్వహింపజేస్తామని కౌన్సిలర్ ప్రకటించారు. శిబిరంలో డాక్టర్ సుదీప్‌కుమార్, వార్డు కౌన్సిలర్ నందకిశోర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, శ్యాం, కాలనీవాసులు జానకి, రాములు గౌడ్ పాల్గొన్నారు.

రాజాపూర్: కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని రాయపల్లి సర్పంచ్ గంగాధర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాయపల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ రాథోడ్, డాక్టర్ రవి, భార్గవి పాల్గొన్నారు.

'బహిరంగసభకు తరలిరండి'

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ, ప్రభుత్వ రంగ సంస్థల ఈపీఎస్ పెన్షనర్ల ప్రావిడెంట్‌ఫండ్‌పై వస్తున్న కనీస పెన్షన్ కరువు భత్యంతో కలిపి రూ.7,500 పెంచాలని, భార్య,భర్తలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఉదయం 10 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జాతీయ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.రాజసింహుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ఆర్టీసీ, ప్రభుత్వ రంగ సంస్థల ఈపీఎస్ పెన్షనర్ల జాతీయ అధ్యక్షుడు అశోక్ రావత్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభలో జిల్లాలోని ఆర్టీసీ, ఇతర ప్రభుత్వ రంగసంస్థల ఈపీఎస్ పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సూరారంలో భక్తిశ్రద్ధలతో బోనాలు


బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

బాలానగర్: మండలంలోని సూరారంలో గురువారం బొడ్రాయి పండుగ సందర్భంగా గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించారు. ఆడపడచులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్ఐ జయప్రసాద్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ ప్రదీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం తగదు



నవాబుపేట: విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు రుద్రారం సబ్‌సెంటర్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీల్లో రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. గర్భిణులకు ప్రతినెలా పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యంపై సూచనలు చేయాలని తెలిపారు. అత్యవసరం అనుకుంటేనే జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. రాత్రి సమయంలో విధుల్లో ఉన్న వారు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వ్యాక్సినేషన్ విషయంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నవీన్, వైద్య సిబ్బంది శకుంతల, శ్రీనివాస్, శరబలింగం, రాఘవేందర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి


బీఆర్ఎస్ జెండావిష్కరణలో నాయకులు

గండేడ్: కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జిన్నారం తండాలో బీఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో వెనుకబాటుకు గురైందని, సీఎం కేసీఆర్ హయాంలో ఊహించని విధంగా దేశానికే ఆదర్శంగా అభివృద్ధిలో తెలంగాణ దూసుకెళ్తుందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, రైతుబంధు అధ్యక్షుడు గోపాల్, రాంచంద్రారెడ్డి, సర్పంచ్ వాల్యానాయక్, ఉపసర్పంచ్ లలితా బాయి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవినాయక్ పాల్గొన్నారు.

సురక్ష పోలీసు కళాబృందం ప్రదర్శన


అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

దేవరకద్ర: మండలంలోని బస్వాపూర్‌లో గురువారం రాత్రి సురక్ష పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. బాల్య వివాహాలు, అత్యాచారాలు, ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాలు, లైంగిక వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, కుల వివక్ష, ప్రేమ పేరుతో మోసాలు, కరోనా వైరస్ వంటి అంశాలపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, సాంఘిక దురాచాలకు సంబంధించి ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మోసాలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్, సర్పంచ్ హన్మంతు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

జడ్చర్ల టౌన్: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చర్లపల్లిలో మొక్కజొన్న పంట నష్టపోయిన మల్లేష్ పంటను ఆయన సందర్శించారు. నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించి రైతును పరామర్శించారు. గ్రామంలో దాదాపు 50ఎకరాల్లో మొక్కజొన్న పంట పాడయ్యిందని తెలిపారు.ఎకరాకు రూ.30వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలత్రిపుర సుందరి దేవి, నర్సింహులు, బుక్క నవీన్, బాలస్వామి పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీపై పోక్సో కేసు నమోదు చేయాలి


నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: రెజ్లర్లపై లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌పై పోక్సో కేసు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఏఐకేఎస్, ఐద్వా, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిరసన ప్రదర్శన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ రెజ్లర్లపై జరిగిన దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని దౌర్భాగ్యపు స్థితి రావడం సిగ్గుచేటన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా తిరుగబడిన వారిపై చంపుతామని బెదిరించడం బీజేపీ అరాచకాలకు నిదర్శనమన్నారు. వెంటనే బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కిల్లెగోపాల్, నాయకులు చంద్రకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఫిల్టర్ల ధ్వంసం

హన్వాడ: మండలంలోని బుద్దారం శివారులో అక్రమంగా కృత్రిమ ఇసుక తయారు చేసే ఇసుక ఫిల్టర్లను గురువారం అధికారులు ధ్వంసం చేశారు. అక్రమంగా కృత్రిమ ఇసుకను తయారు చేసి రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం మండల రెవెన్యూ బృందం బుద్దారం శివారులోని కారంతండా పంచాయతీ సమీపంలో గుట్టుగా కొనసాగుతున్న ఆరు కృత్రిమ ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేశారు. బుద్దారానికి చెందిన కురుమయ్య, రాంచంద్రయ్య, కారంతండాకు చెందిన శంకర్‌నాయక్, గోన్యానాయక్, గంగునాయక్‌లకు చెందిన ఇసుక ఫిల్టర్లుగా గుర్తించి వారిని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. జేసీబీల సాయంతో ఫిల్టర్ బెడ్లను ధ్వంసం చేశారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

డాక్టర్ సరోజనమ్మకు దళితరత్న అవార్డు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రానికి చెందిన అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ దళితరత్న అవార్డు అందుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ సరోజనమ్మ దళిత అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హైదరాబాద్‌లో సరోజనమ్మకు మెమెంటో అందజేశారు.

వెంకట లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయం

బాలానగర్: మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, ఆలయం, చర్చి నిర్మాణం, పలు కులసంఘాల భవనాలు , ఇళ్ల నిర్మాణం కోసం సొంత భూమిని దానం చేసిన మహనీయుడు వెంకట లక్ష్మారెడ్డి అని ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ రాజేందర్ రెడ్డి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్ష పదవి స్వీకరణ, సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వెంకట లక్ష్మారెడ్డి అకాల మరణంతో కుమారుడు రాజేందర్‌రెడ్డికి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్ష పదవి ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కంప్యూటర్లతో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని పాలమూరు యూనివర్సిటీ పరీక్షల పర్యవేక్షణ అధికారి డా.కె. రాజ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల (ఎస్‌వీడీపీజీసీ)లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కె.ఫణిప్రసాద్, డైరెక్టర్ డా.ఇబ్రహీం ఖలీల్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

కమీషన్ వద్దు గౌరవ వేతనం ఇవ్వండి

నవాబుపేట: తమకు కమీషన్ వద్దని, గౌరవ వేతనం ఇవ్వాలని చౌకధర దుకాణాల డీలర్లు డిమాండ్ చేశారు. గురువారం డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండలం నుంచి 52మంది డీలర్లు తరలివెళ్లారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జంగయ్య, రామకృష్ణ, గోపాల్, బాల్‌రాజ్, ప్రకాష్, రాజ్‌కుమార్, పర్వేదీ, నారాయణ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి గురువారం ప్రారంభించారు. ఎండలు మండుతుండటంతో పట్టణానికి ఆయా పనుల మీద వచ్చే వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పట్టణంలోని ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, ఉమాశంకర్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

మిడ్జిల్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సోమవారం నుంచి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన చేపట్టారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏలు వెంకటయ్య, సరిత, దేవమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాజాపూర్: ఐకేపీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ బాలత్రిపురసుందరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐకేపీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆమె సంఘీభావం తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాంబాయి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

బీజేపీలో చేరికలు

భూత్పూర్: మండలంలోని పోతులమడుగులో గురువారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన టి.యాదయ్య, మన్నెమయ్య, మిట్టదాసు, ఆర్.రాజు, జి.బాలకిష్టయ్య, ఆర్.గోపాల్, పెద్ద మల్లేష్, చిన్న మల్లేష్‌లకు రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొత్తకోట మండలం నిర్విన్ గ్రామ బూత్ అధ్యక్షుడి తండ్రి కృష్ణయ్య మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

29న నాటక ప్రదర్శన

స్టేషన్ మహబూబ్‌నగర్: జనతా సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 29న జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌కాలనీలో గల శ్రీమాతా రాజరాజేశ్వరి ఆలయం ప్రాంగణంలో భక్తిరస నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వరకవుల నరహరిరాజు రచన, సంగీతం, దర్శకత్వంలో భద్రాద్రి రామదాస చరితం భక్తిరసన నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ధర్నాకు అనుమతి ఇవ్వండి

మిడ్జిల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 నుంచి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు అనుమతి ఇవ్వాలని గురువారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఏఎస్ఐ ఖాద్రీకి వినతిపత్రం అందజేశారు.

అడ్డా కార్యవర్గం ఎన్నిక

జడ్చర్ల టౌన్: భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ అడ్డా యూనియన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాల్‌నాగయ్య, అధ్యక్షుడిగా ఎస్.నర్సింహులు, ఉపాధ్యక్షుడు కుర్మయ్య, కార్యదర్శి జి.బాలకృష్ణ, కోశాధికారి నర్సింహులుతో పాటు 12మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ప్రతి నెలా 5న పనులకు సెలవుదినంగా కార్యవర్గం నిర్ణయించారు. పనివేళలు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, అడ్డా వద్ద కార్మికులు 8గంటల నుంచి 11గంటల వరకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి


సేవాలాల్ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్: గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచిని పెంపొందించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొదంపల్లి, ఏడుగుట్టల తండాలో సంత్ సేవాలల్ మహరాజ్ ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజనుల కోసం తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, రాంజీనాయక్, హన్ను, చందు, లక్ష్మణ్, శివానంద రెడ్డి, గురుపాదం , శంకర్ నాయక్, దశరథం, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

దూడలపై కుక్కల దాడి


కుక్కల దాడిలో మృతిచెందిన దూడ

జడ్చర్ల: స్థానిక పాతబజార్ సమీపంలో గురువారం అకస్మికంగా కుక్కల మంద ఒక్కసారిగా చెలరేగిపోయింది. పట్టణ సమీపంలో గల వ్యవసాయ పొలం వద్ద గేదెలకు పాలు పితుకున్న సమయంలో ఒక్కసారిగా కుక్కలు దూసుకువచ్చి గేదెల దూడలపై దాడి చేశాయని బాధిత రైతులు సలాం, కొరుపల్లి లాలయ్య వాపోయారు. తాము తేరుకుని కుక్కలను అదిలించే ప్రయత్నం చేస్తుండగానే కుక్కలు దూడలపై ఎగబడ్డాయని, దీంతో తాము భయబ్రాంతులకు గురయ్యామన్నారు. కుక్కల దాడిలో ఒక దూడ అక్కడికక్కడే మృతిచెందగా, మరో దూడ తీవ్ర గాయాలయ్యాయన్నారు. కుక్కల నియంత్రణకు సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ చనిపోయిన దూడను స్థానిక మున్సిపల్ కార్యాలయానికి తీసుకువచ్చి నిరసన తెలిపారు. ఇటీవల కాలంలో తమ చుట్టుపక్కల గల రైతులకు సంబంధించి దాదాపు 15 దూడలను ఇదేవిధంగా కుక్కలు దాడి చేయడంతో చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను మున్సిపల్ కమిషనర్ షేక్ దృష్టికి తీసుకెళ్లడంతో కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ రాజు కోరారు.